ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ జూలై నెల 13-వ తేదీ, ఆదివారము

కథానిక

జీవితమంటే?

కు. జానకిరామ్ పట్నాయక్

చంద్రుడు తేఘాలముసుగులో పరున్నాడు చుక్కలు అక్కడక్కడా మిణుకు మిణుకు మంటూ కాపలా కాస్తున్నాయ్ నేనూ పెళ్లిపెళ్లిగా వస్తూన్న చల్లగాలుల్ని పీలుస్తూ కండ్లు మూసుకొని పక్కమీద దొర్లుతున్నాను హృదయం నుంచి వుప్పొంగుకొస్తున్న ఆనందప్రవాహంలో కండ్లలోని నిద్ర కొట్టుకు పోయింది!

మర్నాడు బి ఏ ఫలితాలు తెలుస్తయ్! నేను తప్పక ప్యాసవుతాను! అదీ మొదటిశ్రేణిలో!

స్నేహితులూ, చుట్టాలూ శుభాకాంక్షలు తెలియజేస్తారు మా నాన్నగారి ఆనందానికి అంతే వుండదు!

ఇంకా? ఎన్నో టి పార్టీలు బహుమానాలు! . సినీమాలు! సైర్లు! .

అయితే ఒకప్పుడు ఫేలయి పోతే అయి పోతేనో? ఛీ! ఛీ! ఫేలయి పోవటమా? ఇంతవఱకూ జరిగిన చరిత్రలో నే నెందులో ఫేలయినానని యిప్పుడిందులో ఫేలవటానికి? అసంభవం! నే నేగనక ఫేలయితే వాళ్లో. యెంతమంది జతపడాలి? అబ్బే! ఫేలవుతాన్నది అనకోవల్సిన మాట కాదు! తప్పక ప్యాసవుతాను! అదీ మొదటిశ్రేణిలో!

వివిధాలోచనల్లో ఉంటూండగానే ఉషఃకాంత చిన్నవ్వు తూర్పునూ వికసించింది ఆనందోద్రేకంతో పక్షులన్నీ మనోహరంగా రకరకాల కృతుల్లో ఆహ్వానగీతాలాలాపిస్తున్నాయ్! ఉరకల వేస్తూన్న హృదయాన్ని సంభాళించుకొని, త్వరత్వరగా కాలకృత్యాలు తీర్చుకొని ఆరుమైళ్లు దూరంలోఉన్న స్టేషనుకు బయలుదేరాను ప్లాటుపారం మీద కాలుంచేసరికి పదిమంది సహపాఠులు కలిశారు మెయిలు రావటాని కయిదు నిముషాలేవుంది! పరామర్శల్లోనూ, కరస్పర్శల్లోనూ మూడు నిముషాలు దొర్లుకుపోయాయి! చేతి గడియారం చూచి "యింకా రెండు నీరుషాలున్నయ్!" అని బాలా వేసే గొణుక్కున్నాను వాకితి గమనించి ఒక మిత్రుడు "ఎం టుకోయ్ ఆ అదుర్దా? నీ చేతిలో నే వుంటుందిలే పంచదాగలడ్డూ! మామూలుగా చెల్లం లడ్డూలో, మాడిపోయిన పకోడీలో!" అన్నాడు ప్రశ్నార్థకంగా అతని వేపు చూశాను చిర్నవ్వుతో అతడు ఒవాచిన్నాడు "మనలేమీ కాదు నువ్వు ఫస్టు డివిజనులో వస్తావు మేము మాత్రం యే రెండోదాంట్లోనో, మూడోదాంట్లోనో ఉంటాం! లేపోతే అదీ లేదు! నువ్వు వా యు యా నంలో హుచోని పత్రాల్ని పట్టుకొస్తావు మేము కాలినడకతో భూమ్మీది యిసుకరేణువుల్ని వూదుకుంటూ ఉంటాం! తెల్సిందా?"

"ఒకప్పుడు నువ్వన్నదేనిజమైతే-" మాట పూర్తికాకముందే పొగలుచిమ్ముకుంటూ మెయిలు ప్లాటుఫారం చేరుకుంది అందరమూ పార్శిలువాన్ వేపు ఉప్పెన పెట్టుగా పరువెత్తాం! ఆరుకామలూ తెల్లించి పత్రికకొని గబగబా విప్పి ఫలితాలున్న పుటవేపు దృష్టులు పోనిచ్చాను. ఫస్ట్‌డివిజన్-రోలు నెంబరు- సెకండ్-థర్డ్ . రోలు నెంబరు పార్టులు ఎక్కడా, ఎందులోనూ నా నంబరు కనిపించలేదు చూసేవి భాగాన్నే చూస్తున్నాను- పదికిన నెంబరు పెరుపుతున్నాను ప్రతీ అంకెనూ భాగా చూసి ఫలితాల పుటల్ని కలియతిప్పాను ఏ మూలనూ నా అంకెకనిపించలేదు కండ్లయెదుట పచ్చపచ్చని గీటలు, పల్లనల్లని మబ్బులు అలుముకుంటున్నాయ్! హృదయ స్పందనం నిముషానికి కొన్ని వేలపార్లు ఎక్కువైపోయింది! ఉత్సాహం పూర్తిగా విలుప్త మైపోయింది! చేతుల్లోని శక్తి చల్లబడి పోయింది! పత్రిక దిగువపడిపోయింది! స్నేహితులు అపడిపోయిన పత్రికను యెత్తివారు కాని కృంగిపోతూన్న హృదయాన్ని యెవరూ సంభాళించలేదు నా బాధను యెవరూ లక్షించలేదు అప్పుడు. "నేను ప్యాసయాను రామం!" అని మొదట పలకరించిన స్నేహితుడన్నాడు

"ఔను! నువ్వు కాలినడకతో భూమ్మీది యిసుక రేణువుల్ని వూదివేశావ్! నేను మాత్రం విమానంలో హుచోని పత్రాల్ని పట్టుకో లేకపోయాను! యింతకూ నా విమానమే యెక్కడో పడిపోయింది!" అన్నాను వుదాసీనత్వంతో వల్లబడిపోయిన ముఖాన్ని లెచ్చిపెట్టుకున్న నవ్వుతో!

"అరరే? చూడు నీ నెంబరిప్పుడే చూపిస్తాను!" అని ఆ మిత్రుడు ఆతృతో పత్రికలో పదక వారంభించాడు ఐదు నిముషాలు వ్యగ్రచిత్తంతో అతడు ప్రయాస పడ్డాడు తరువాత తలయెత్తి కూన్యంగా నా వేపు చూశాడు

"లేగుకదూ?" అన్నాను తీవంలేని నవ్వుతో!

"నీలాంటివాడు యెక్కడ నే నా ఫేలవటం?" అన్నాడాశ్చర్యంగా!

"ఎక్కడ్లో యెందుకు? యిక్కడనే గా వున్నాను!" అన్నాను నిర్దీవంగా!

"బహుశా నీ నెంబరు పొరపాటున—"

"అచ్చిపడలేదనా అంటావు! హుం! ఫేలయిన ప్రతీవ్యక్తి యిలానే అనుకుంటుంటాడు"

"లేదు లేదు! తప్పక యేదో పొరపాటు జరిగే వుంటుంది!"

* * *

జీవితంలో అపజయం పొందిన దినం యిదే! గమ్యస్థానం చేరుకున్నాక నిలువుపూటు నా కూలి పొవటానికిదే తొలి సారి!

బరువెక్కిన హృదయంతో కాళ్ళీడ్చుకుంటూ మధ్యాహ్నానికింటికి చేరుకున్నాను ఎదురికంటా పడకుండా గదిలో దూరి మంచంమీద పడిపోయాను నేననుభవిస్తున్న బాధ అవ్యక్తం! యింట్లోని వారికి తెలిస్తే యేమంటారో? మా నాన్నగారిని తలచుకుంటే మనసు భేజారెత్తి పోతున్నది! పిల్లవాడు బి ఏ ప్యాసయి మంచి వుద్యోగంలో ప్రవేశించి చేతికి చేయి కలుపుకొడుని వారు గాలిలో మేడలు కడుతున్నారు! కాని నేను మాత్రం సర్వస్వాన్నీ దోపిడీ యిచ్చి వేశాను! వారికి ముఖం యెలా చూపటం? ఫేలయిపోయి కూడా యెలా బతికున్నానో వాళ్లే తెలియకున్నది? . ఎందుకో నేనా పడి చావాలని పిస్తున్నది! కాని చచ్చి యేం పాధిస్తాను? బి ఏ ప్యాస లేనుకదా? అయితే బతికి వుండి యేం సుఖం అనుభవిస్తాను? ఏం కాంతి దొరుకుతుంది? అందరూ నన్నే నిందిస్తారు! కాని వాడు ప్కర్మను యెవరూ అనరు! నిజమే! ఉరితీతకేం చేసినవానికి పడ్తారు! కాని ప్రాణాలుతీసిన ఆయుధానికి పయ్యరు కదా?

సాయంత్రం కావస్తూంది నేను మాత్రం తలగడలో ముఖం దూర్చుకొనే ఉన్నాను తలయెత్తి చూసే పరికి యెవరో తలగడను తడిపివేసి నట్లనుభవించాను కండ్లూ బుగ్గలూ తడుముకొనేసరికి యేడుస్తున్నట్లు గ్రహించాను హృదయజ్వాల కండ్లనుంచి నీటిధారలై బయటికి ప్రవహించుకొస్తున్నదికాబోలు? కండ్లను కమీజుతో తుడుచుకొని కిటికీదగ్గఱకు పోయి నిల్చున్నాను! వాకు మర్నే సూర్యుడుకూడ అప్పుడు దిగువకువాలి కృంగిపోతున్నాడు! మా నాన్నగారు ఆఫీసునుంచి వచ్చే వేళయింది నీలి మబ్బులు అంతటా వ్యాపిస్తున్నాయ్! వాటికి మర్లే నాలోకూడ చింతి క్రమక్రమంగా వ్యాపించుకు పోతున్నది! నా పాడు ముఖాన్ని వారి కేవిధంగా చూపించేది? వారిని యేవిధంగా సమీపించేది? మా పతితల్లి యీ సంగతి వింటే నిజంగా రండికాపతారం తెల్పక మానదు!

"రామం యెక్కడ?" మా నాన్నగారిస్వరం వినిపించింది వారో చ్చేశారు! నా విషయం అడిగారు కూడాన్ను! ఏమి చేయడం? ఉండడమా? పారిపోవడమా? ఆత్మహత్య చేసు.. అబ్బా!

"యీదినం రిజల్ట్సు ఔటయాయ్! వాడెడి?" అన్నారు వారు

"పొద్దుటనుంచీ గదిలో బజ్జున్నాడు!" ఇది మా పతితల్లి జవాబు!

ఏమీ తోచక ఆకాశం వేపు చూస్తూ నిల్చున్నాను చెవులుమాత్రం వెనుక నుంచి వస్తూన్న ఆతని పదధ్వని వింటున్నాయ్! . వారు మెల్లిమెల్లిగా వస్తున్నారు నా శ్వాస వడివడిగా బయటకూ లోపలకూ పర్వులెడుతున్నది! వారు సమీపించారు! భుజంమీద వారి చేయిపడ్డది!

"ఒంట్లో యెలా వుంది?" అని ప్రశ్నించారు నానోటినుంచి జవాబు రాలేదు.

"ప్యాసయావా?" రెండో ప్రశ్న వేశారు నన్ను తవవేపు తిప్పుకొని!

వారి పొమ్మయూ తీమీదకు నా దృష్టి పోయింది 'ప్యాసయావా?' అన్నదానికి వాడిపోయిన లతలా నా మెడ దిగువకు వాలిపోయింది వారు నా భుజాన్ని వూపి "మాటాడం వేం?" అని గద్దించారు

"లేదండీ నాన్నగారూ!" అంటూ వారి పాదాలమీద పడిపోయాను హృదయం తిరిగి వుప్పెన పెట్టుగా ద్రవిభూతిమైపోయింది! వెక్కి వెక్కి యేడుస్తూ ఆ పాదాల్ని అలానే పట్టుకొని ఉండిపోయాను

"ప్యాసకాకపోతే యేం ఘనకార్యం చేయటాని కింటికొచ్చావ్? దగ్గఱగానే యేరు రెండు ఒడ్లూతీసి పాలు తూండికదా! అందులో పడి చావలేకపోయావ్? సిగ్గులేని విధవ్వు ముఖం యెలా చూపించటానికొచ్చావ్?" అని పతితల్లి గద్దించింది!

"పోనిద్దూ యెందుకలా అంటావ్? పాపం చదివి చదివి లేజారెత్తిపోయి ఫేలైపోయాడు!" అని ఉరిపినవుండు మీద ఉప్పచేసి నాన్నగారు పాదాలు లాక్కొని జల్లిపోయారు

ఫలితాలు తెలియని నిన్నటివఱకూ ప్రపంచం నన్నొక మేధావంతునిగా తలిపోసింది! ఆ ఫలితాలు బయటపడ్డ యీ నాడు ప్రతీఒకరు నన్నొక తెలివితక్కువ దద్దమ్మగా జమకట్టి వేశారు! లోకం తీరే యింతకామాసు!

ఆత్మీయులనుంచి అన్నిమాటలు విన్నప్పటికీ నా హృదయం చలించలేదు! ఆత్మహత్యా ప్రయత్నం చేయలేదు!. యీ దినం కాకపోతే రేపయినా నా కృతార్థతి బయట పడుతుంది! తప్పదు! చదువు ఆరంభించి యింతవఱకూ యే ఒక తరగతిలోనూ తప్పలేదు! కాగా ప్రతీ యేడాదీ ప్రథమశ్రేణిలో వస్తున్నాను! అయితే యిప్పుడేనా ఫేలవడం? ఏదో పొఱపాటువల్ల నా నంబరు అచ్చుపడలేదు!

రాత్రయింది! యింతవఱకూ భోజనానికెవరూ పిలవటంలేదు పరికదా గుక్కెడు మంచినీళ్లయినా యిచ్చిన పాపానపోలేదు! అయినా ఆకలీ దాహమూ చావనే చచ్చాయి! మరెందుకు?

నిద్ర లేకుండానే తెల్లవార్చాను! సగం ప్రాణాల్తో స్టేషనుకు బల్లాను దుఃఖంతో బరువెక్కిపోయిన తల సరిగా మోదకు లేవనేలేదు!

వేళకే మెయిలు వచ్చింది! తిరుగా వెళ్లిపోయింది! తప్పిపోయిన మరికొందఱి విద్యార్థుల సంబంధు అచ్చుపడ్డయ్! వాటిలో నాది మాత్రంలేదు!

తిరుగా యెన్నోమాటలు విన్నాను! అన్నీ సహించాను! ఎందుకు? అజ్ఞాతమైన ఒక ఆశబలం యిస్తున్నదూనాన!

రెండుమూడు రోజులు దొర్లుకు పోయాయ్! ఆ మర్నాటు మరికొన్ని ఫలితాలు తెలుస్తయ్! కాని?

"రామం!"

కఠోరంగా పిల్చారు నాన్నగారు. కృతిపాటుతో లేచినిల్చాన్ను

"ఏమిటిది?" మరింత కర్కశంగా ప్రశ్నించారు!

నాకు మాటరాలేదు చేతిలో ఉన్నది ఏకో సినీమా మాసపత్రిక! నిజంగా అది చదవాలని తీయలేదు. యాదాలాపంగా పత్రాలు తిరుగవేస్తున్నాను ఇకేముంది? ఖూనీ చేయలేదు! కాని చేతిలో ఆయుధం ఉంది! నేరం స్థిరపడిపోయింది! "సిగ్గులేదూ ముఖానికి? యిలాంటివి చదివేకదూ పరీక్షను పాతిపెట్టావ్? ఛండాలుడా? మానానికి మగ్గిచావక సినీమా మేగజైన్లు పట్టుకొని కూచుకుతున్నావ్?" అని ఆ పత్రికను లాక్కొని ముఖాన్నే సి కొట్టారు

"సినీమాపత్రికలూ, పిక్సు పత్రికలూ చదివే దొరగారు బి. ఏ ఫస్టు క్లాసులో ప్యాసయారు! హుం! పౌరుషం అనేదిఉంటేగా జన్మకు? పరోక్షరైతే యీ పాటికి యేందులోనో పడి చచ్చిఉందురు! . అయినా వీరికి చావందుకు? నాన్నగారి సంపాదన తేరగా వస్తూంటే పాల్లన్నీ స్నానం చేయొచ్చు!" అన్న పతితల్లిగారి మాటలు చెవుల నుంచిపోయి హృదయంలో నాటుకున్నాయ్! తల గిర్రుమన్నది! పహనం కర్పూరంలా కరిగిపోయింది! మర్నాటి ఫలితాలగురించి పెట్టుకున్న ఆశలు అంతరించాయ్! . చావే శరణ్యంగా కన్పించింది! ఫేలయిపోయిన పాపానికి చావే ప్రాయశ్చిత్తమైతే మరెందుకు చావకూడదు? బతికివుండి యేం శాంతి సౌఖ్యాలనుభవించటం? చస్తే చిరశాంతి జరుగుతుందేమో?

రాత్రి పదయింది! దిక్కులన్నీ శూన్యంగా ఉన్నాయ్! ఆకాశం మౌనం వహించి ఉంది! నా పాదాలు రైలు పట్టాలు వేపుపోతున్నాయ్!

గాలిలో హాయి ఉంది! పువ్వుల్లో వాసన ఉంది! వెన్నెల్లో చల్లదనం ఉంది! ప్రకృతిలో మాధుర్యం ఉంది! కాని నాలోమాత్రం జీవంలేదు! ఏ మాత్రమూలేదు! ఏదో ఒక ప్రేరణ మాత్రం నిర్జీవంగావున్న నా శరీరాన్ని అనంతంగా పఱచి ఉన్న ఆ యినుప పట్టాలవేపు పోసుకుపోతున్నది! కాస్సేపటిలో మృత్యు యాత్రంతో రైలుబండి వస్తుంది! మరి మరి . అప్పుడు !

"అహ హ్హ హ్హ"

భీషణమైన అట్టహాసాన్ని విని గతుక్కుమన్నాను వనక్కు తిరిగి చూశాను! ఏదో వల్లనిదాయ పూతుక్కుంటూ నా వేపే వస్తున్నది! బహుశా మృత్యువై ఉంటుంది! శరీరం ఒక్కసారి జలదరించింది! కాని అంతిలోనే నవ్వూ వచ్చింది! చావు కోపం పోతున్నవాడికి యెందుకు భయం?

"ఏయ్! నిలవకు!" అంటూ ఆ ఛాయ సమీపించింది చంద్రునికప్పిన మేఘాలు విడిపోయాయ్! వెన్నెల్లో ఆ ఛాయ ఒక పురుషవ్యక్తి అనీ, అతని నోటినుంచి వస్తూన్న దుర్వాసనబట్టి అతడు తప్పతాగి ఉన్నాడనీ గ్రహించాను నేను జవాబివ్వకపోవడం గమనించి భుజంమీద చేయివేసి యిలా అన్నాడు "మాటాడవేం? మూగాడివా? చూడు ప్రకృతి యెంత సుందరంగా ఉందో?"

అప్పటికి నేను జవాబివ్వలేదు నా భుజం పట్టుకొని వూపుతూ "ఏమిటా వల్లో చూపుల? ఎవరికోసమా నిరీక్షణ?" అని గట్టిగా అరచాడు! వాడు

(ర-వ పేజీ చూడుడు)



కర్నూలులో వనమహోత్సవం సందర్భంలో జిల్లాకలెక్టరు పతీమణి, ఒక మొక్కను నాటి నీరుపోస్తున్న దృశ్యం.

మద్రాసుప్రాంతపు ఆర్మింగ్ కమాండర్ బ్రిగేడియర్ యం. ఎస్. థిల్లాన్ వనమహోత్సవ వారం సందర్భంలో జులై 7-వ తాంబలం ఏరియా హెడ్ క్వార్టర్సు ఆవరణలో మొక్కలను నాటుతున్న దృశ్యం.

జగ్గయ్యపేటలో వనమహోత్సవం ఊరేగింపు.



చిత్తూరు జిల్లాలో క్షామ బాధితుల సహాయార్థం అమెరికన్ క్రిస్టియన్‌లు పది లక్షల పౌన్ల ఆహార పదార్థాలను విరాళంగా యిచ్చారు ఈ ఆహార పదార్థములను వెల్లూరునకానికి చెందిన బాల్టిమోర్‌లో ఓడికెక్కించి, రవాణా చేయడం ప్రారంభమైంది ఆ మొదటికాలోని భారత రాయబారి సేన్, సేవలో కౌన్సిల్ పరిపాలన శాఖా కార్యదర్శినుంచి, రేపులో ఈ ఆహార విరాళమును స్వీకరించారు ఆహారం ఓడలోకెక్కిస్తుండగా, భారత రాయబారి సేన్, ఆయన సతీమణి పరిశీలిస్తున్న దృశ్యం.

పెద్దనాయని చెరువు ప్రాజెక్టును మైనరుఇరిగేషనుస్కీములో చేర్చాలి

మాదిరాజు రామకోటేశ్వరరావు

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా చెన్నారావుపాలెం గ్రామములో ఆనాదినీదమై పుణ్య పైభవమునలను భాటుచున్న "ఒక పెద్దతటాకము" పెద్దనాయని చెఱువు అనే పేరుతో ఉండిఉన్నది దానికి చాల గట్టి మరమ్మతు చేయబడిన ఒకతూము యధాస్థితిలో ఉన్నది దానిలోనుండి ఒకమనిషి లోపలనుండి చెలుపలికి రావచ్చునని తెలియుగలదు దీనినిబట్టి దాని ఆధిక్యతి గ్రహింపవచ్చును కాపనములు మొదలగు రికార్డులు కనుపించలేదు కాని, పరంపర తెలిసినగాధను బట్టి యీ చెఱువునీరు 8 మైళ్ల దూరమునున్న కృష్ణానదివరకు పారదల అయినదనిన్నీ, చెఱువులోతట్టు, ఒక పెద్దసుందు ఉండెననియు, దానినీనిన వందకుపైన ఆవులు పడుకొనినవని విని యున్నారు ఆ జిల్లారు శివారులో అనగా చెఱువుకు 5, 6, ఫర్లాంగుల దూరములో చెరువు కలింగనుండి ప్రవహించెడి కట్టేటికి కట్టబడి శిథిలమైన ఒక ఆనకట్ట నేటికిని కనబడుచున్నది ఎత్తయిన కట్టయు, 3 తికట్టడమున్ను, గొప్ప కలింగయు, గట్టిస్థితిలో మొత్తం మీద యీ చెఱువు ప్రాశెర్డు పురాతన మైనదనిన్ని, రెండువందల సంవత్సరముల పైకాలము నయుర్వస్థితియందున్నదనిన్నీ, అంచనా వేయవచ్చును.

ఈ చెఱువు పాతికట్టయే చాల ఎత్తయినది. దానిని పిడబ్లియుడి గట్టి మరమ్మతు చేసియుండిరి ఈ చెఱువుకు వాల్లుమైళ్ల దూరమునన మన్నమిడిచర్ల శివారులోనుండి బయలుదేరిచిన్న చిన్న వాగులను తివలో చేర్చుకుని చెరువులోచేరి నాల్గు అంగుళముల వర్షముతోనైనను నిండించి మిగిలిన నీరును తిరిగి యేరుగా ప్రవహించుచు పరిటాల గ్రామములో యిటీవల వేయబడిన చెరువునునింపి, కలిగిలోండవద్ద కృష్ణలో చేరుచున్నది యీ వాగు కొన్నిచోట్ల కట్టేనీయును, కొంతి దూరము ఏనుగు గడ్డవాగు అనియును పిలువబడుచున్నది దీనికి అల్లూరువద్ద తూర్పుగా తిమ్మాపురపు శివారులోని కోనాయ గండివద్దనుండి వాగు స్వరూపమున బయలుదేరి ఒక ప్రవాహము అల్లూరు సమీపమున యీ కట్టేరువాగులో చేరుతున్నది మరియు చెరువులో తిట్టునకూడ తూర్పునుండి ఒక కొండవాగు చేరుచున్నది బాజ్జారు శివారులో కన్నెకరుదువాగుఅనే వాగున్ను జగ్గన్నాపురపు సామీప్యమునుండి బయలుదేరి రాళ్ళవాగున్నూ, గొట్టుముక్కల సమీపమున ఉన్న తోళ్లివాగున్నూ, పరిటాల శివారులో చేరి మర్దులమ్మవాగు, బొల్లిగుండు వాగు అనేవి ఉపజల ప్రవాహములుగా ఉన్నవి.

ఈ ప్రవాహ జలమును సద్వినియోగము చేయబూనినట్లయిన మూడు వేల ఎకరములు పల్లపుసాగు అగుననుటలో సందేహములేదు. ఇంతసాగు ఒకప్పుడు అయినదని పూర్వులు చెప్పుకొనేవారు ఇప్పటికిని ముందు చెప్పిన విధమున ఈ క్రింద నుదహరించిన ప్రకారం భూమి సాగు అగునని మా విశ్వాసము.

	యకరములు
1 పెద్దాపురము ఊరుపైట కట్టుచున్న కట్టుక్రింద అల్లూరు శివారులో	200
2. కోనాయగండి ప్రాంతముల చెరువు వేసినట్లయిన అల్లూరు, చెన్నారావుపాలెం .	400
8. పెద్దనాయని చెరువు గండి వేసి మింజూరైన ఎస్టిమేటు ప్రకారం ఆక్విడెటు కట్టినట్లయితే చెన్నారావుపాలెం, బాజ్జారు శివార్లవరకు	700
4 పరశింహారావుపాలెంశివారు	200
5 గొట్టుముక్కలలో ప్రస్తుతం రైతులు తమ శక్తికొలదిగా కట్టిన ఆనకట్టను పక్కామరమ్మతు చేసినట్లయిన	400
6 పరిటాల చెరువుక్రింద ప్రస్తుతపు సాగు	800
7 ఈ చెరువును వృద్ధిచేసి పట్లయిన ఇంకా సాగు	800
మొత్తము	3,000

పెద్దనాయని చెరువు మరమ్మతు చేయబలయునని ఇరిగేషను డిపార్టుమెంటువారు 1908, 1909 సం॥ సంకల్పించి, గండిపేయించి కలిగేకట్టి చెరువుకు రాయికట్టి యింతవర్షము మరమ్మతు పూర్తిచేసినారు లోతట్టు రైతుల పట్టాభూములు సుమారు 40 ఎకరములు నష్టపరిహారమిచ్చి తీసికున్నారు రైతుల భూములలోనుండి కాల్వల కొరకు భూమి తీసికొని కాలువలు త్రవ్వించినారు కాని వాగుకు కట్టవలసిన అక్విడెట్టుకు రేవేల రూపాయిలయినా మంజూరు ఇవ్వక బ్రిటిషు ప్రభుత్వాధికారులు 15 సం॥ల కాలము వరకు రైతులమొరలను వినక నిరాదరణ చేసినారు ఈ కారణముచే 180 ఎకరములు మాత్రమే పల్లపుసాగు అగుచూ వచ్చినది ఈచెరువు మరమ్మతు అయిన పిమ్మట, పరిటాల జాగీరుదారు యీ వాగుకు అడ్డుకట్టకట్టి క్రమక్రమముగ మరమ్మతు చేయుచు సంవత్సరముల పేరిట 800 ఎకరములవరకు పల్లపుసాగు వృద్ధిచేసినారు కాని బ్రిటిషు అధికారులు ఎరిగి యుండియు మాపెర వినియుండలేదు.

1924 సంవత్సరము మేనెలలో ఆకస్మాత్తుగ ఒక తుఫానువచ్చి కృష్ణాజిల్లాలో 60 70 పెద్దచెరువులను తెంపివేసినది కట్టవద్ద 40 అడుగుల నీరుపైకి లేచి, కట్టపైనుండికూడ పారలితుదిక్కు వాగుప్రదేశమున గండికొట్టినది.

చెరువును మరమ్మతు చేయుటకు ప్రజలు పెట్టుకున్న మొరలు బహుసంఖ్యాకములు అయినను ప్రభుత్వ కారులు వాటని చెవిటెట్టలేదు. దీనితో పాటు తెగిన పరిటాల చెరువును అచ్చటి జాగీర్దారు మరమ్మతు చేయించెదరు తరువాత శ్రీ శ్రీ యాకుబ్ హుస్సేన్ మంత్రిగారు రైతుల దరఖాస్తుపై పునర్విమర్శించుటకు ఉత్తర్వు యిచ్చిరి తరువాత శ్రీ "రామసుందరం" ఎగ్జిక్యూటివు ఇంజనీరుగారు గ్రామలెక్కలను, ప్లానులను, ఎస్టిమేట్లను పూర్తిగా మాచి చెరువు మరమ్మతు చేయుటకు పద్నాలుగు ప్రాయము నిచ్చిరి.

చెరువు తెగిన తరువాత కాంగ్రెసు మంత్రివర్గకాలము వచ్చేవరకు గడచిన కొన్ని సంవత్సరములలో ఇంజనీరింగు డిపార్టుమెంటు అధికారులు ఇచ్చిన రిపోర్టులవలన ఈ చెరువును టి. ఆర్. కాళనుంచి తొలగించుటయు, లోతట్టు భూమిలో తుమ్మలు, వగైరాలు పెంచి డిబ్బు సంపాదించుటయు కొంతికాలం జరిగినది ఆటుపిమ్మట "వాల్" కలెక్టరుగారు కొందరు క్రింది తరగతుల లీడువారలకు యీభూములను పంచిపెట్టవలయునని అందుకొరకు కో-ఆపరేటివు సిస్టమునైన కాలనీ ఏర్పాటు చేయవలయునని శిఫార్సు చేసినందున ఆ క్రుకారము లోతట్టు భూమిని అల్లూరు చెన్నారావుపాలెం గ్రామములోని కొందరు రైతులనున్నూ, గ్రామమునపబు, కరణములకున్నూ పంచియిచ్చిరి ఈ స్కీమును పెరవేర్పుటకొరకు ఒక కో-ఆపరేటివు సొసైటీకు నియమితుడైయున్నాడు రామసుందరంగారి రిపోర్టును గమనించియుండలేదు.

700 ఎకరముల పల్లపు పాసుకు ఆధారభూతమైన చెరువును మరమ్మతు చేసి సంవత్సరమునకు దాదాపు 700 పుట్లధాన్యమును పండించి సుమారు వయ్యిమంది కూలిజనులకు జీవనోపాధి కల్పించే ఏర్పాటు చేయక, లోతట్టు భూములో పైవిధముగ కాలనీ ఏర్పాటుచేయుట అనగా "బాగ్గుమ్మకై కల్పతరువు పొడుచుట సుమతీ"

ప్రస్తుత ఆహారసమస్య యావద్భారతదేశమును ఎదుర్కొనియున్నది. అధికాహారోత్పత్తికొరకుబుద్ధిమంతులు అనుదినము వ్యవసాయాభివృద్ధికి సలహాలనిచ్చుచున్నారు. వ్యవసాయాభివృద్ధికి నదీనదముల ప్రాజెక్టులేగాక మైనరు ఇరిగేషను మరమ్మతులు విరివిగా జరుపవలసినదని అనుదినము కోరుచున్నారు. ప్లానింగు కమిటీవారు ప్రతి జిల్లాలోను కమిటీలద్వారా విషయములను తెలిసికొని కొంతడబ్బు వ్యయముచేయించి జలాధారములను, జలాశయములను బాగుచేయించుటకు పూనుకున్నారు యిట్టి తరుణమున మా పెద్దనాయని చెరువు ప్రాజెక్టును గురించి ఉన్న తాధికారుల దృష్టికి తేవడము సమంజసమని విశ్వసించుచు యీ విజ్ఞప్తిని నివేదించుచున్నాము. సుమారు 400 ఎకరములు పరటాగా ఇప్పించుటను సమంజసమగను, న్యాయముగను ఉండగలదు

Sparkling Teeth & Healthy Gums

నీమ్ టూత్ పేస్టు వాడితళతళలాడే దంతాలను, ఆరోగ్యకరమై దృఢమైన చిగుళ్ళను నిశ్చయంగా పొందండి ఆరోగ్య సూత్రములమీదను ఆధునిక శాస్త్ర సూత్రములమీదను తయారుచేయబడింది

వేపపుల్లయొక్క విషహర, దుర్గంధ హరగుణములు కలిగినది

A Calcutta Chemical Product

మద్రాసు ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు.

శతమూలికాది లేహ్యము

40 తు - రు. 18-0-0

లోకోపకారకసింధూరముతో; కళ్ళశాస్త్రాలతో తయారుచేయబడినది

ఈ లేహ్యము శ్రీఇరుసాదుల సమస్త మలవ్యాధులవలన కలుగు బాధలను శరీరమున అయినదేహ పొడలు మచ్చలు; 20 మేహములను; 18 కుష్ఠువులను శ్రీఘ్రముగా కుసుమలు, నష్టనంతానము మాన్పి, చక్కని సంతానము కలుగజేయును.

శ్రీ భుజంగరాజ్ వైద్యశాల, కాళ్లకూరు, గోదావరి జిల్లా.



మలేరియా

మూపవేం ప్రాణముంతు తీయు మహామారి ఈ సంవత్సరం కనీసం 30 కోట్ల ప్రజలకు మలేరియాతో బాధపడుతారు వీరిలో కనీసం 30 లక్షలమంది మరణిస్తారు

క్వైనా!

అరయహ నైమును సేవిస్తుంది

గత 130 ఎండ్లుగా మలేరియా చికిత్సకు క్వైనా ముఖ్యాధారంగా ఉంది రోజుకు 1 నుంచి 1½ గ్రాములు (15 నుంచి 30 గ్రెయిన్లు) క్వైనా 5 నుంచి 7 రోజులవరకు సేవిస్తే అది మలేరియా ఒక్క జాడిని నయం చేస్తుంది.

తిరిగి తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం చేయేందుకు క్వినిసైన్ 14 రోజులు సేవిస్తే ఉత్తమంగా పని చేస్తుంది ఇది క్వినైన్ వల్ల వేరే, ఏంటా క్విన్ పాస్పేట్లు మిశ్రమము నీవిని వైద్యులు చెప్పకుండా సేవించవలెను

దిగువతెలుపబడు: మూడిన్ & హారిస్ లిమిటెడ్ మంతురావుచెట్టివీధి, మద్రాసు

E-2

పాలసుగంధ లేహ్యం

పవిహేహాములు మేహరోగము, మధుమేహము, కురుపులు, దర్మవ్యాధులు, కుష్ఠు, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను నివారించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు ధరలను 20 తులముల డబ్బీకు 2-0-0, షోడ్డేశి ప్రత్యేకము

జి.సి.ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద మందుల, పెరిదేవి. (నెల్లూరు జిల్లా)

బహుమతి రు 500

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుపూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా నువ్వనగల "మహా మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 నుండి వయస్సువరకు వెంట్రుకలను వల్లగా నల్లచును ఇదిగాక మెదడుకు బలమునిచ్చును. జ్ఞాపకశక్తి, తలనొప్పి వగైరా జబ్బులు పోగొట్టును "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా వెరిసివుంటే ఒక సీసా రూ 3-8-0, 3 సీసాలు రూ 9-0-0 సగము వెరిసివుంటే ఒకసీసా రు 5-0-0 3 సీసాలు రూ 12/- పూర్తిగా వెరిసి వుంటే ఒకసీసా 7/- 3 సీసాలు రూ 18/- అధి వనిచేయదని నిరూపించిన రూ 500/-

INDRA LABORATORIES
(18) P o RajDhanwar (H Bagh

(బహిష్టు) ఏ హెతువువలన ఆగిపోయినను ప్రవర్తి (గవర్నమెంటు రిజిష్టరు) చేసి ఒక్కరోజులో తిరిగి యథావత్తగా బహిష్టు మొదలై పెద్దగు రు 7-0-0 వంతున నిరోగమునకు "వర్జ్య"తాత్కాలికము రూ 4/ ఫలితాలు రూ 7-8-0 వి పి ఆర్డరు 14.

(ఒరుబీజము) పిల్లకాయ వాసి. బూరి కోలు ఒరుబీజము వాతరోగము వి హెచ్ ఆయిల్‌తో వెంటనే నివారింపబడును మొదట్లో ఉపయోగించినవారు రు 3 మోతాదు 4 రోజుకు మండు రూ 3

NAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 25

పాకిస్థాను:-మెస్సర్సు మిలాన్ అండ్ మిల్లర్, 157 బ్రాడ్వే మద్రాసు

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్యూస్ వెండర్లు కావలెను

ఊరు:	జిల్లా:
డోర్నకల్	Nizams
పామిడి	(అనంతపురం)
అమ్మవద్రోలు	గుంటూరు
ఉప్పుసుందూరు	"
బంటుమిల్లి	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక.

జీవితంఅంటే...?

(5 వ పేజి తరువాయి)

మహానాడ కోపం వచ్చింది! కాసు బోతు పెధవ! ఏమిటీ బాధింపు?

తిరుగా అతడు "ఎవరికోసం తమ్ముడూ చూస్తున్నావ్?" అని అతి మెత్తగా ప్రశ్నించాడు నేనిక వూరుకోలేక పోయాను "చావుకోసం!" అని గర్జించాను అది విని అతడు విరగబడి నవ్వుతూ "వహవ్వా! ఎంత మంచి అయిన మాటన్నావ్ తమ్ముడూ? కావలిస్తే నన్నూ తోడుచేసుకో!" అన్నాడు. ఏం జవాబివ్వాలో స్ఫురించిందికాదు అతనే తిరుగా అందుకున్నాడు. "లోకులేమన్నారో విను! 'సజ్జన్‌కే సజ్జన్‌మిలేరో చందనానికే కర్పూరం' తెలిసిందా? ఏదీ ఒకసారి! యిద్దరమూ ఒకసారి కౌగలించుకొని తరువాత మృత్యుదేవత ఒడిలో శాశ్వతంగా పరుందాం!" అని నా చేతిని గట్టిగ పట్టుకున్నాడు

అతని ప్రవర్తన నాకేమీ బచ్చింది కాదు పెధవది పానకంలో పుడకలా తయారయాడు. చావుకోసం తెగించిన వాడికి మధ్య నీ ఆటంకం యేమిటి? . బండిరావటాని కట్టే వ్యవధిలేదు చచ్చేముందీ ప్రాణాలు యీతాసుబోతుచేతుల్లో పతితమైపోతోంది!

బలవంతంగా చేతిని విడిపించుకొని పట్టాలమధ్యకు పోయి పరుకున్నాను అతడూ నా వెనుకనే వచ్చి నాపక్కనే పరున్నాడు "హోయ్‌హోయ్ ఎం చక్కనిగాలి! దీనికే మలయమారుతం అంటారు! యీవెన్నెలా, ఈగాలీ ఈనిశ్శబ్ద వాతావరణం హృదయంలో తీయని గుబుల్నీ, శరీరంలో మృదువైన గగుర్పాటునీ కలిగిస్తున్నయ్! కాని తమ్ముడూ నీవుక్రింద గేమిటో యింత గట్టిగా తగులుతున్నదీ? . అరరె రైలుపట్టాలోయ్! నువ్వూ ఈపట్టామీద పరున్నావా యేమిటి?" అంటూ అతడు లేచి కూచున్నాడు నన్నూ లేవమన్నాడు కాని నేను లేవలేదు అది చూసి తమ్ముడూ పట్టాలమీద పరుకోవద్దు బండిగాని వస్తే తారుమారవుతావ్" అన్నాడు నన్నొదిలి పెట్టవయ్యా నా ఖర్మానికి! బండొస్తే రానీ! చంపనీ! ముక్కలు చేసి పేయనీ! నీకెందుకు మధ్యనా? అని అతణ్ణి తన్ని బయటకు నెట్టేశాను. అతడు శరీరాన్ని దులుపుకుంటూ లేచినిల్చాని వికటంగా నవ్వి "నమస్తేభాయీ! అరరె నమస్తే కాదు ధన్యవాదాలు తమ్ముడూ! మహా బాగా అన్నావు! అతురలతులివ్వొచ్చుకదోయ్ నీకు! . అరే పిచ్చివాన్నా! బండికిందపడి, ముక్కలైచచ్చి యేమిటి సాధిస్తావోయ్! చూడు! నిజంగా నెలుతున్నాను నాతో గాని ఉన్నావూ అంటే కాలం యెంత మజాగా గడిచిపోతుందో ఒకసారి చూడు! ఉమర్ ఖయాం జీవితం మనది - డబ్బుకాలోచిస్తానేమో? రేడియో దగ్గర నిల్చుని - గొంతెత్తాలూ అంటే ముప్పయికి తక్కువ వుండదు. పత్రికలకు కథ రాశామా అంటే పాతికకు తక్కువ ఉండదు! . ఇద్దఱ మూకాలాన్నీ యిట్టే చెట్టేయగలం! అన్నాడు నేనేమీ జవాబివ్వకుండా బాగా సర్దుకుని వెల్లికిలా పరున్నాను అది చూసి అతడు దగ్గర కొచ్చి కూచొని గొంతు అదోలాచేసి అన్నాడు "ఒక పనిచెయ్! . ముందుగా ఎవరి పైకిలు కిందనైనా పడిచావు! ఎలా వుంటుందో తెలుస్తుంది మజా!" అప్పటికీ నేనూరుకున్నాను

"బానే గాని యిప్పుడు రాబోయే బండికిందనేనా పడ్డం" "ఆఁ" అని క్లుప్తంగా జవాబిచ్చాను కాలం చాపకింద నీరులా చల్లగా ప్రవహించుకుపోతున్నది సిగ్నలుదగ్గర పచ్చ దీపం వామృత్యువును ఆహ్వానిస్తున్నది. దూరంనుంచి ఆదేవతి గొంతుధ్వని బొంగురుగా, భయంకరంగా వినిపిస్తున్నది! ఇంకో అయిదు లేక పదినిముషాలు మాత్రమే! కాని ఈ తాసుబోతువధవ నన్ను ప్రశాంతంగా చూడనిచ్చేటట్టులేదు!

తిరుగా ఏదో వాగనారంభించాడు!

"ఓహో! యిదాసంగతి? ఈ బండిలో-నిన్ను ప్రేమించి, దగాచేసిన నీ ప్రియురాలొస్తున్నది కదూ? అందుకే ఆమె ఉన్న బండికిందపడి ముక్కముక్కలైపోవటానికి నిశ్చయించుకున్నావ్! శెహభాష్! గొప్పపంగతి! అహంతి! ప్రియురాలికోసం ,అహంతి అమరఅహంతి!!"

దూరంనుంచి వస్తూన్న యింజను మీద దీపం మృత్యువుయొక్క ఒంటి కన్నులా కనుపించింది! శక్తిని కూర్చుకొని, ధైర్యం పదలపర్చి, కండ్లుమూసుకొని వెల్లికిలా పరున్నాను!

తిరగా ఆ త్రాసుబోతు పేలాపనలు వెవుల్లోపడ్డది! "హహహా తమ్ముడూ! జీవితం అంటే ఏమనుకున్నావ్? ఒక యుద్ధరంగం! దీనికి భయపడ్డం ఇదేమను మృత్యువులోగల పిరికితనం! అనుభవాలనే సముద్రంలో నే కష్టాలనే గాలి వానలూస్తుంటాయ్! వాటికి తట్టుకొనకపోతేనే ప్రళయం కలుగుతుంది! సుఖదుఃఖాలు మానవత్వంలోని రెండు భాగాలు! ఒకదాని కొసంబించి రెండోదానికి భయపడ్డం ప్రకృతి విరుద్ధం! భయంయొక్క పేరురూపమే చావు! తెలిసిందా? ఓయి పిరికిపందా! ఇదేనా నీ మనుష్యత్వం? ఇదేనా నీ బుద్ధి? అన్ని జీవుల్లో అధిక్యుడవుకదా నీవు యిలానేనా నీవు పంచరించాల్సిందీ? ఛీఛీ! జీవితంలో వచ్చిన కష్టాల్ని తెగుల్కోలేని నీవంటివాడు నిజంగా చావాల్సిందే! బతికివుంటే భూభారం తప్ప వేరేమీలేదు! పో చావు పిరికిపందా! చావు!. యిప్పుడే!. ఈక్షణమే!"

అతనిక్కడ మరి నిల్చోలేదు! అంగలు చాచుకుంటూ యెటో వెళ్లిపోయాడు!

నాలో కాస్త స్థైర్యం వచ్చింది! అతడన్నట్టు నేను కేవలం పిరికివాడినే అందుకే చావుకు సిద్ధపడిఉన్నాను! ఎందుకాచావు? బి ఏ లో ఫేలయి పందుకూ, సవతితల్లి ఆడిపోతిలకూ, నాన్నగారి నిర్లక్ష్యతికూ జడినిపోయి!

పరువులు తీసుకుంటూ, వికారంగా నోరు తెఱచుకొని, భయంకరకంఠంతో మృత్యురూపంతో బండిరచ్చిస్తున్నది! బహుశా నూరు గజాల దూరం ఉంటుందేమో? "జీవితం యుద్ధరంగం అనుభవాల సముద్రం కష్టాలనే గాలి వాన వీటికి తట్టుకొనకపోతే ప్రళయరూపం చావు! అన్ని జీవుల్లో అధిక్యుడవూ నీవు ఇలానేనా పంచరించటం జీవితంలోని కష్టాల్ని ఎదుర్కోలేని నీవంటివాడు నిజంగా చావాల్సిందే! బతికివుంటే భూభారం పో చావు!"

అతని మాటలు వెవుల్లో గింగురుమంటున్నాయ్! అప్పుడవి ప్రణవ మంత్రాల్లా తోచినయ్!

మృత్యువు సమీపించినట్లేసింది!, పరి పరిగజాల దూరమే!

ధైర్యం విద్యుచ్ఛక్తిలా శరీరమంతటా ప్రవహించింది! బస్!

ఒక్కవురుటున లేచి పట్టాల ప్రక్కను నిలుచున్నాను!

"జడ-బడ" శబ్దంతో మృత్యువు నన్ను దాటుకుపోయింది!

నానార్థశివశతకము

శ్రీ పొంగూరు శ్రీనివాసులు

ఈ "నానార్థ శివశతకము" నెవరు వ్రాసిరో తెలిసికొనుటకు నీ శతకమున నెట్టి యాధారములు కాన్పించుట లేదు కవినామము తెలియకున్నను నిత డెవడో పూర్వ కవియనియు, రొంపిచర్ల వాసియనియు, "మల్లుపట్ల రామారెడ్డి"చే పంపాదించబడి, ఆంధ్ర వి. ప్ర శ్రీ కొండూరు కృష్ణమాచార్యులవారిచే పరిశీలింపబడి, "వడ్లమూడి రామయ్య" గారిచే ప్రచురింపబడిన ప్రతుల మూలమున తెలియవచ్చెడిది ఈ నానార్థ శివశతకమున కీకయిని గాని, పూర్వకవి స్తుతియనిగాని కృతికర్త వంశ వర్గ వారులనుగాని యేవియూ తేలుంటంజేసి ఈ గ్రంథకర్త నామ మరయుట దుస్సాధ్యమైనది.

ఈ శతకకవి- స్వగ్రామము రొంపిచర్ల యని తెలియవచ్చినను ఈ రొంపిచర్ల యేమండల మందలిదో తెలియకున్నది దీనినిగూర్చి మన్నిగులలో చర్చింప నీ గ్రామము ప్రసిద్ధమైనదనియు, నెల్లూరు జిల్లాయందో, కడప జిల్లాయందో యున్నట్లు జ్ఞాపకమని నుడివిరి ఈ రొంపిచర్ల గ్రామమే కవి స్వగ్రామమని నుడువుట యేలయన రొంపిచర్ల శివునికీ కృతినిచ్చుటంబట్టి ఇదియే యతని స్వగ్రామమై యుండనోపునని తలంచుటకు వీలుగనున్నది. ఇంచుక విమర్శించినచో, కవినివాసము రొంపిచర్ల గ్రామమే యని నిర్ధరించుటకు వీలుకలుగదు. ఎట్లందురేమో, కవి రొంపిచర్ల వాసియైనచో అందుండు శివునికి అంకిత మిచ్చుటవలనిగాని, లేకున్న నీయరాదనిగాని నియమమే మున్నదా? కవి పేరు గ్రామమునకు చెందినవాడై యుండవచ్చును అతనికి రొంపిచర్ల శివునిపై మక్కువ యొక్కువగా నుండవచ్చును దావంజేసియే యతడా శివునకు తా రచించిన గ్రంథ మంకిత మొసగి యుండనోపును ఈ వాదముగూడ సమంజసముగానే యున్నట్లు పొడనూపెడివి. కాని ఏదైనను నీ శతకకవి రొంపిచర్ల వాసిగానైనను లేకున్న తత్ప్రాంతీయుడుగానైన నుండి తీరవలయును

ఈ శతకమును సొంతముగ తిలకించిన నీకవి మిక్కిలి శివభక్తి కలవాడని గోచరమగుచున్నది ఇట్లనుటకు కారణమేమన నితను తన శతకమును-

॥"శ్రీ గిరిజాప్రియవాధా
రాగద్రోధాది దోషరహిత చరిత్రా
యోగీశ నిమత చరణా
భోగికలయరొంపి నెర్ల
పుర వరనిలయా"॥

॥"తెనుగు గీర్వాణ పదములు
దెలియనటుల
వరసిసమకూర్చి నెప్పెతి వార్యులలర
నీరుతూసంగడి నానార్థ శివశతకము
దీని భవదంకితమొనర్తు దేవదేవ"॥

అని రొంపిచెర్ల పుర నిలయుడైన శివునకంకిత మొసగుటచేతను ప్రతి పద్యాంతమునను శ్రీకంఠశివా! యనియు సహిరాడ్భూపా! యనియు, పంబరశేఖరా! యనియు, బన్నగాధిపహారా! యనియు, మహీధరచాపా! యనియు, దైత్యహరా! యనియు నింకను పెక్కు నామములతో శివుని పేర్కొనుటచేత నితని శైవభక్తి యనిర్వాచ్యమై యున్నది

ఈశతకమున మొత్తము నూటముప్పదియైదు (135) పద్యములున్నవి. ఇందు నొక (1) గీతపద్యమును తక్కుంగల నూటముప్పదిన్నాల్గును (134) కంద పద్యములుగనున్నవి. ప్రతిపద్యమును మూలపదమును, వానికి నానార్థములును పొందుబరుపబడి యున్నవి పద్యములు నోటికిసులువుగా పట్టుబడునట్లున్నవి. నానార్థములన్నియు పార్శ్వముగనే యున్నను, కొన్ని వచలిపోయియేయున్నవి కాని కందమున నెన్నిపదములు నిముడ్చనునో నన్నింటిని పొసగూర్చియేయున్నాడు కొన్ని పద్యములందు ఛందోదోషములు లేకపోలేదు. కాని యీదోషములు కవికృతులనుటకు వీలులేదు ఏలన నిది మిక్కిలి ప్రాచీనమైనదగుటచేతను, మాతృకనుండి పెక్కు ప్రతికలు, ప్రతికల కుపప్రతికలును పుట్టుటచేత నీకొడుకు లేర్పడియుండనోపును. ఇందలి పద్యములు చదువ చదువ హృదయంగమముగనున్నవి.

ఈకవి మిక్కిలి శ్రమించి నానా గ్రంథపఠనముగావించి యనేకార్థ పదముల కడుంగడు నుపయోగకరములై, యమూల్యములై వాడుకల్లో నున్న వానిని సేకరించి ఇందు పొంగుపరచి నాడినుట పత్యేదూరము కాజాలదు ఆంధ్రభాషాభిమానులకుపహారమై, బాలబాలికలకు పట్టుగొమ్మయై, యాంధ్రభారతీకిరీటమానికయై నీచిన్న పొతియు శ్లాఘాపాత్రతను బడనీయున్నది ఇట్టి మహోపకారమొనర్చిన ఈకవి నామమైనస్మరింపజాలకపోవుట మిక్కిలి శోచనీయము ఇట్లు తనవానుధేయమును సైతము తెల్పుకోవకుండుటజూడ నితడెవడో స్వార్థరహితుడనితేటతెల్లమగుచున్నది

ఈతికాదని "శ్రీ గిరిజా ప్రియవాధా !" యనియు, నానార్థముల మొదలిడుచు, మూడవ పద్యమున "శ్రీయవలక్ష్మియు, శ్రీయు "అని శ్రీకారము పేముందు తీసికొనుటచే నితడు పూర్వకవులవలె కావ్యాదిని శ్రీకారము మేలని వాడియున్నాడు అంతియగాక శతకాంతమున ప్రాచీనులవలెనే తన శతకము చదువుటచే గల్గు ఫలితమును—

॥ నానార్థ శబ్దశతకము
మానసమున నిలుచునట్లు మరి
చదివిన యా
మానవునకు దీని గలితా
జ్ఞానంబును గల్గు సుగుణ
జ్ఞానంబధివా!॥

యనివాకొనినాడు, అంతితో చాలించక పాపమిగ కవి తాను వ్రాసిన యీ శతకము శాశ్వతముగ నుండవలయుననుచు—

ఈరమ్యశతక మిద్దరి
వారూఢిగ నిలుచుగాత
హరిహరజలజో
దరులుండు దాక నిపరు
త్తైరక మాగాక భక్తితులకు
నధివా!

యని తన హృదంతరమున నున్న భావమును వెలిబుచ్చుచు పాంతిము జేసినాడు. ప్రాచీనుల నుపరించుచు వచ్చిన, నిధానము లిందుపై నుదాహృతమై నట్లుండుటచేతను, నిది రమారమి పది సంవత్సరములకు మునుపు సంపాదించిన 'దిగుట చేతను (ఉపోద్ఘాతమున నుల్లేఖించినట్లు) అప్పటికీ యా ఉపపుత్రిక ప్రాప్తి పడియుండుటచేతను, నిది యెవరో పూర్వకవిచే కొంతికాలమునకు మున్ను విరచింపబడి యుండనోపు నమట యొటు జూచినను సమంజసమై యున్నది.

ఉపోద్ఘాతమున చెప్పినట్లు ఈ గ్రంథము నెల్లూరు జిల్లాయందలి గూడూరుతాలూకా సిద్దవరం గ్రామవాస్తవ్యులును, "శ్రీ యల్లుపట్టు వారాయణరెడ్డి"గారి కుమారులు నగు, "రామిరెడ్డి"గారికి పది సంవత్సరముల వాడులభ్యపడినదట వీరు ఆంధ్రభాషాభిమానులగుటకతన దీనిని ప్రచురింప ప్రయాసపడి తన యభీష్టమును నెరవేర్చుకొనిరి. దీని పంపాదకులగు "రామిరెడ్డి"గారు "వి వి పాయుడు" గారికి జాప వారు దీని మేలరసియచ్చొత్తించుచు నీ క్రింది పద్యమును వ్రాసెను. ఈ పద్యముచే దీని యుపయోగము, గుణము, దెలియవచ్చుటం జేసి దీనిని పొందుపరచు చున్నాను

॥ మాన్యుడు నెల్లూరు మండలాంతర్గత, సిద్దవరావాసశీలమల్లు పట్టు వంశాగ్రణి భాషాభిమానుండు శ్రీ రామిరెడ్డి యీశతకము దెచ్చి చూపినదిని తెలుసుకొనిరి దలమానికంబగునన్న మనసు కతిగి యచ్చు వేయించితిని బిలాంధ్ర లోటికి తెలియ నానార్థముల్ తేటగాను ॥

॥ బాలురకు గూడ గ్రాంథికభాష
మన్న
చిత్రవ్రతురులన్ని విశేషములను
బోధపడుకన్నె యీ చిన్ని
పొత్తమిందు
చదివినంతనె యీనాడె దుదు
డయ్యు॥

(వి వి. పాయుడు)

అజ్ఞాత వాసమున నింకను నెన్ని యుద్గ్రంథము లున్నవో యూహింతీతము అట్టి యమూల్య గ్రంథములు గల వారు ఉదార స్వభావులును, నిరంతరము భాషామతల్లికును కింకరులును, శ్రీమంతులు నైన ప్రకాశకుల ప్రోత్సహించి ప్రచురించి ఆంధ్ర భారతికిని, సోదరాంధ్రజాతికిని మహోపకారమొనర్చి ధన్యులగుదురు గాక!

తెనాలిలో ధాన్యంధర పెరుగుదల

ప్రభుత్వానికి యువజన కాంగ్రెసు విజ్ఞప్తి

తెనాలి, జూలై 10 కంట్రోళ్లు తీసివేసిన తరువాతి, తెనాలిలో నేటి ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవని, ప్రభుత్వం వౌక ధరలకు ఆహార ధాన్యాలను సప్లయి చేసేందుకు దుకాణాలను యేర్పాటు చేయాలని, తెనాలి పట్టణ యువజన కాంగ్రెసువారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు మొన్న 7వ తేదీ సమావేశంలో తీర్మానం చేశారు.

సమావేశంలో గన్నె శ్రీనివాసరావు గారు అధ్యక్షత వహించారు.

కలగర పిచ్చమ్మగారి మృతికి సంతాపము ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానం చేశారు.

రాజాజీ ప్రభుత్వంపట్ల విశ్వాసం ప్రకటించిన కాసన సభా సభ్యులకు అభినందనాలు తెలిపారు.

వారఫలములు

శ్రీ రావినూతల ఆంజనేయులు

జూలై 13-వ తేదీ మొదలు 19 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి 16 నుండి బుధశుక్రులతో (కటకం) కుజుడు (తుల) గురువు (మేషం) శని (కన్య) రాహువు (మకరం) చంద్రుడు (మీన, మేష, వృషభ, మిథునాల్లో)

రాశ్యంతర గ్రహయోగములు

14-రవి-రాహు (షడాష్టకం) 17-బుధ శుక్రు (యుతి)

మార్కెటు మార్పులు

15, 16 ల్లో స్వల్ప అభివృద్ధి 17, 18 ల్లో మందమూ వెండి-బంగారములూ-ముత్యములూ-బియ్యము మొదలగు తెల్లని ధాన్యములలోనూ అగపడుతుంది ఈ మందాన్ని గమనించి కొనడానికి వినియోగించుకొనండి పైవారంలో అభివృద్ధి నూచిన ఖన్నవితాలూ యినుము టా, నూవులూ-క్రమిణా పెరిగే సూచనలున్నవి.

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో బుధ, శుక్ర శనులూ 15 వరకు రవీ మీకు అనుకూలురు కాని వ్యయాధిపతి గురువు కుజ వీక్షణంవల్ల అన్నిరంగాలలో నూముందుకు సాగనివ్వకు తీవ్రమైన ఆలోచనలు కలుగుతవి కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు అగపడవు కాని సంఘ వ్యవహారాల్లో ఎదుర్కొనవలసిన వారుంటారు 18, 14 ల్లో కుటుంబ ఆర్థిక వ్యవహారాల్లో పొరపాట్లు ఎక్కువ ఆరోగ్యం కూడా కొంత తగ్గుతుంది. 15, 16 ముఖ్య మిత్రులను కలుస్తారు, 17, 18 ల్లో మనస్సు నిలకడ యుండదు పరిష్కారాలూ పెట్టుబడులకూ 19 లాభకరం.

వృషభం (కృత్తిక,2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో కుజ శుక్రులూ 16 నుండి సూర్యుడు మీకు అనుకూలురు ఇతర గ్రహబలం ఎక్కువగాయున్నా వ్యాపార వృత్తులు నిరాటంకంగా సాగుతవి లాభం స్వల్పంగా యుంటుంది సంఘంలో ప్రతికక్షులను ధైర్యంగా ఎదుర్కొన కలుగుతారు ఆరోగ్యం గత వారంలోకన్నా మేలుగా యుంటుంది విద్యార్థులకు చదువు సాగదు పెట్టుబడులకూ నూతన యత్నానికీ 18 అనుకూలం. 17, 18 ల్లో ముందు ముందు పనోయపడగల ఆపత్తులను కలుస్తారు. 19 స్పెక్యులేషన్‌లో పొరబాట్లూ డబ్బునష్టం

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు శుక్రులు మాత్రమే అనుకూలురు ముఖ్యగ్రహ ప్రతికూలంవల్ల లాభంలేని ప్రయాణాలూ సామాన్య ఆటంకాలూ మానసికంగా తొందరులు 'ఇది' అని గట్టిగా చెప్పలేని అనారోగ్యం కలుగుతూన్నా చెనుకబడిన వ్యవహారాలలూ ఆర్థిక సర్దుబాట్లనూ చేసికొన కలుగుతారు కార్యసాధనకు మధ్యవర్తులను కలియడం జరుగుతుంది స్పెక్యులేషన్ ఆస్తి మార్పులూ ఆపడం మంచిది.

కర్కాటకం (పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో సూర్య శనులు అనుకూలురు ముఖ్య గ్రహ సంచారం విశ్రాంతినివ్వదు జవాబుదారీ పనులు ఎక్కువగా అలుసురవి చిన్నల ఆరోగ్య విషయమై కొంతశ్రద్ధ వహించవలసి వస్తుంది వ్యాపార స్పెక్యులేషన్లలో అకస్మాత్ నష్టసూచనలు కలుగుతవి కాని పెద్ద లాభసూచనలుకాని నష్టసూచనలు కాని లేవు సంఘ సమాజిక వ్యవహారాలలో తీవ్రత తగ్గుతుంది విశ్రాంతి పొందికలుగుతారు ఆస్తి మార్పులకూ పెట్టుబడులకూ 17, 18 అనుకూలం.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో కుజ గురు శుక్రులు అనుకూలురు గ్రహసంచారం విశ్రమఫలితాన్నే సూచిస్తుంది. పరిపడని వార్తలు వినడంవల్ల మనస్సు కొంత సంచలనానికి లోనవుతుంది ఉద్యోగ వృత్తుల్లో పరిపడనివారు ఉత్సాహంతో అగపడడంవల్ల సందేహాలకు గురియాతారు ఆర్థిక తొందరలు ఎక్కువగానే యుంటవి 17, 18, 19 ల్లో మిత్రుల సహాయం పొందకలుగుతారు వారాంతంలో పెట్టుబడులూ ఆస్తి మార్పులూ లాభకరం

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి శుక్రులూ బుధులూ అనుకూలురు మీ కష్టాలకు మీరే కారకులు ఇతరులను దూరవలసింది లేదు యదార్థం బయటపడటంవల్ల కొంత విన్నతనంపడవలసియుంటుంది ఆర్థికంగా తొందరలు తక్కువగా యున్నా కుటుంబంలో శ్రద్ధగూపలేని పరిస్థితులు కలుగుతవి మీ శ్రేయోభిలాషులకు మిమ్ములనుగురించి విసుగు కలుగుతుంది మంచి మిత్రులతో సత్కాలక్షేపం జరపడం అవసరం అందువల్ల మానసికంగా విశ్రాంతి కలుగుతుంది.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో రవి బుధ గురు అనుకూలురు, ముఖ్య గ్రహబలం అన్నియత్న కార్యాలలోనూ ఉత్సాహంగా చురుకుగా యుంచుతుంది కుటుంబంలో కుభ పుణ్యకార్యాలు నిర్విఘ్నంగా సాగుతవి వృత్తి ఉద్యమాలలో సంతృప్తికరమైన పరిస్థితులు కలుగుతవి 17 నుండి ఆరోగ్యం సంతృప్తికరంగా యుండదు ముఖ్య కార్య క్రమం ప్రయాణం 16 సాయంత్రం లోపుగా ముగించడం మంచిది రాజకీయాల్లో ప్రతిపక్ష వర్గంవారితో మైత్రి జరుపకలుగుతారు ఆస్తిమార్పులకూ పెట్టుబడులకూ 18, 14 లాభకరం

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో శుక్ర - శనులూ 7 రాహువూ అనుకూలురు గతివారంలో వృత్తి ఉద్యోగాలలో కలిగిన మార్పుల వల్ల సంతృప్తి కలుగదు. ఒకప్పుడు ఒకరికి చేసిన మేలు తిమకు సంబంధించి కాకపోయినా యితరుల ఆక్షేపణలూ-పరిహాసాలకూ గురియాతుంది ప్రజల మానసిక భావనలు ఎలా మారుతూ యుంటవో గ్రహించుకలుగుతారు బద్ధకం ఎక్కువగా యుండడంతప్ప ఆరోగ్యంలో పొరపాట్లు ఎక్కువగా యుండవు, ఆర్థిక పరిస్థితులు గతివారంలోకన్న మేలుగాయుంటవి

ధనస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో కుజ గురు శుక్రులు అనుకూలురు కుటుంబంలో రాహువు ఆర్థికంగా అనేక సందేహాలకు గురిచేయగలదు మిమ్ములనుగురించి అపవాదులు కూడా బయలుదేరవేసేవా దుంటారు స్వవిషయాలనీ రహస్యంగా యుంచుకొనడం అవసరం. శుభ పుణ్యకార్యాలూ- ప్రయాణాలూ జయప్రదంగా ముగుస్తవి. పెట్టుబడులకూ నూతన యత్నానికీ 17, 18 లాభకరం.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణ ధనిష్ఠ 1, 2,)

ఈ వారంలో కుజుడూ 16 వరకు రవీ అనుకూలురు చెప్పుకోదగిన మార్పులేవీ కలుగవు ఆరోగ్యం మధ్యతిగ్గి పురల సర్దుకుంటుంది వ్యాపార వృత్తుల్లో ఎటుపోనూ తోచదు కాలం ఎలా జరుగుతుందా అనిపిస్తుంది వ్యావార స్పెక్యులేషన్లలో మీ నిర్ణయం పరిగాయుండదు. త్వర కష్టనష్టాలకు దారితీయవచ్చు పరిష్కారాలూ పెట్టుబడులూ వారాంతంలో లాభకరం.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధుడూ 16 నుండి రవి అనుకూలురు అనుకూల పరిస్థితులు లేనప్పుడు కాలాన్ని గమనిస్తూ యుండడం అవసరం దూరంగాయుండి చూస్తూయుంటే ప్రపంచానుభవం ఎక్కువగా కలుగుతుంది అందుకే కష్టాలూ - బాధలూ - ఆధ్యాత్మికంగా ఉపకరించి విజ్ఞానాన్ని ప్రసాదించగలవు మానసిక సంచలనాన్ని తగ్గించి విశ్రాంతిపొందడం మీకు అవసరం ఆరోగ్యం తుదాతురంగా యుంటుంది ఆర్థిక తొందరలు తగ్గినట్లే అగపడుతవి కాని తీరవు దైవధ్యానం కదలవద్దు

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో గురు శుక్రులుమాత్రం అనుకూలురు. పలుమారు ఏకోవిధమైన బాధ మనస్సుకు కలుగుతూనే యుంటుంది ఖర్చులకు పరిపడేబ్బు సమయానికి రావడం పద్దుబాట్లు కలుగడం జరుగుతుంది సంఘపరిస్థితులు తిన్నగా యుండవు గౌరవాన్ని క్రిందికి లాగవలెనని ప్రతికక్షులు మీకు చాలా మంది యున్నారు. గమనించియుండడం అవసరం 18 మిత్రులను కలుస్తారు 14, 15 ఖర్చులు పెరుగుతవి 16, 17, 18 ల్లో పరిష్కారాలూ - పెట్టుబడులూ- నూతనయత్నం లాభకరం

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.